చట్టవిరుద్ధమైన, నియంత్రణలేని చేపలవేటపై అవగాహన

విశాలంధ్ర-అచ్యుతాపురం: సముద్ర జీవులను పరిరక్షించడానికి స్థిరమైన ఫిషింగ్ పద్ధతులు అవసరమని ఎంపిఈడిఎ నెటిఫిష్ ఎస్ సిఓ పి హనుమంతరావు అన్నారు. శుక్రవారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌లో ఎంపిఈడిఎ నెటిఫిష్ ఆధ్వర్యంలో చట్టవిరుద్ధమైన, నియంత్రణలేని చేపలవేటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . సముద్ర జీవుల పరిరక్షణ , స్థిరమైన ఫిషింగ్ పద్ధతులు , మత్స్య ఎగుమతులకు, చట్టవిరుద్ధమైన , నియంత్రణలేని చేపలవేట ఫిషింగ్ పద్ధతులను అమలు చేయడం అంశాలపై అవగాహన కల్పించారు . మత్స్య వనరుల కోసం విధ్వంసక చేపలు పట్టే పద్ధతిగా గుర్తించబడిన ఎల్ఈడీ లైట్ ఫిషింగ్‌ను నిషేధించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాదరావు , ఫిషరీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రవితేజ , మెరైన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పైడిరాజు , కాంటినాంటల్ మెరైన్ ఎగుమతులు మధు వర్మ , ఫిషర్మెన్ సొసైటీ ప్రెసిడెంట్ జగ్గారావు , హెచ్‌డిసి సత్యానంద్ అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు .

నేటి యువతతోనే రేపటి దేశ భవిష్యత్

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-పాయకరావుపేట: నేటి యువత రేపటి దేశ భవిష్యత్తు అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన హెూం మంత్రి అనిత మాట్లాడుతూ తల్లిదండ్రులు కూలి పనులు చేస్తున్నా, ఆర్థిక స్తోమత లేకున్నా, వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. నేడు యువత నిరుద్యోగ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని తెలిపారు. కంపెనీలు వస్తే, తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుందని రైతులు విలువైన భూములు ఇచ్చారని, పరిశ్రమలు స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతీ ఒక్కరికి ఉద్యోగం వస్తుందని భావిస్తున్నానని, ఒకవేళ ఉద్యోగం రాకపోయిన నిరుత్సాహం పడవద్దని తెలిపారు. మరో మూడు నెలల్లో 200 కంపెనీలను తీసుకొచ్చి మెగా జాబ్ మేళా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. గత 5 ఏళ్లలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఒక కంపెనీ ఏర్పాటు కాలేదని, ఇప్పుడు పెద్ద సంఖ్యలో కంపెనీలు వస్తున్నాయన్నారు. బల్క్ డ్రగ్ కంపెనీలు, స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతున్నాయని, యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో 25 వేల ఉద్యోగాలు కల్పించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నానని హెూం మంత్రి అనిత వెల్లడించారు. అంతకుముందు దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ.కల్యాణి, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.సత్య దేవి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర-సబ్బవరం: క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ అధికారులు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రశ%శీ%గించారు.ఈ సందర్భంగా అయన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించి, సర్వసభ్య సమావేశం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికారులు తమ శాఖ పరమైన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ అన్నమయ్య జిల్లాలో ఎంపీడీఓ పై జరిగిన దాడి కి ఖండిస్తూ దీనిపై పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి నిందితున్ని అరెస్టు చేసినట్లు తెలిపారు. అనకపల్లి నుండి లంకెలపాలెం రోడ్డు మారమ్మత్తులకు ఒకే టెండర్ రావడం తో పనులు జాప్యం జరిగాయన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు ఆశాఖ కు జమ చేశామని, త్వరలో ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. నారపాడు సర్పంచ్ మామిడి శంకర్రావు ద్వాక్రా మహిళా మార్ట్ పని విధానాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా దీనికి స్పందించి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్థానిక ఎంపీడీవో పి. పద్మజ ను మహిళా మార్ట్ పని తీరుపై దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. అక్రమ మద్యం విషయంలో పోలీసు ఎక్సైంజ్ అధికారులు ఎవర్ని ఉపేక్షించవద్దని అన్నారు. అలాగే మైనింగ్ అధికారులు గ్రావెల్ , మట్టి, ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి. పద్మజ, వైస్ ఎంపీపీ లు శరగడం ఝాన్సీ లక్ష్మి రాణి, చొక్కాకుల గోవింద, సి .ఐ పిన్నింటి రమణ, పలు శాఖల అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

30 న విజయవాడలో జరిగే పోరు దీక్షను జయప్రదం చేయండి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్‌లో వక్తలు

విశాలాంధ్ర-అనకాపల్లి: పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనకాపల్లి కోడిగంటి గోవిందరావు భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని,ఫీజు రీయింబర్స్మెంట్ 2100కోట్లు వసతి దీవెన 1480 కోట్లు విడుదల చెయ్యాలని, యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చెయ్యాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు విద్యాసంస్థలకు రాలేదని విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాల యాజమాన్యాలు, ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు ప్రభుత్వం నుంచి రాలేదని విద్యార్థులను పరీక్షలకు హాజరు కానివ్వకుండా ఉంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ గారు ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనకాపల్లి కోడిగంటి గోవిందరావు భవన్లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. బాబ్జి అధ్యక్షతన విద్యార్థి,యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్, పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1480కోట్లు పెండింగ్ లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు క్వార్టర్ల రూపంలో డబ్బులు జమ అయ్యేటివి గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక క్వార్టర్ మాత్రమే విడుదల అయ్యి మిగతా మూడు క్వార్టర్లు విడుదల కాలేదని తెలిపారు రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు దానిలో ఒక క్వాటర్ ఫీజులు 708 కోట్లు విడుదల చేశారు మూడు క్వాటర్లకు సంబంధించి దాదాపు 2100 కోట్లు విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యలు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను ఇబ్బంది పదుతున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు.గతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో యువగలం పాదయాత్రలో మేము అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని పీజీ విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ గారు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పైబడిన ఇంతవరకు జీవో నెంబర్ 77 పైన మాట్లాడటం లేదని మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే పోరు దీక్షను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభజన విభాగం నాయకులు హరికృష్ణ,కుమార్,పిడిఎస్ఓ నాయకులు రుద్రి, ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్ సింహాద్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ నామినేటెడ్ పదవుల పై క్యూ కడుతున్న నాయకులు

పదవులు పందారంపై ఎమ్మెల్యే బండారు కు తలనొప్పి

విశాలాంధ్ర-కే కోటపాడు : నామినేటెడ్ పదవులపై గంపెడాశలు పెట్టుకున్న తెలుగు తమ్ముళ్లు ప్రభుత్వం ప్రకటిస్తున్న ప్రాథమిక సహకార సంఘాలలో త్రిసభ్య కమిటీల నియామకం కోసం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వద్దకు గ్రామస్థాయి నాయకులు పెద్ద ఎత్తున క్యూ కడుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఆరు నెలలు దాటుతున్న కింద స్థాయి నాయకులకు ఎటువంటి ప్రాధాన్యత లేదు. ఇప్పటివరకు పలు కార్పొరేషన్లకు , కుల సంఘాలకు చైర్మన్లుగా డైరెక్టర్లుగా అతి కొద్ది మందికి అవకాశం కల్పించారు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లు ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా త్రిసభ్య కమిటీలతో కాలయాపన చేసింది. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం సహకార సంఘాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని , వైకాపా నాయకులు ఐదేళ్లపాటు దోచేశారని , వారి అవినీతి బట్టబయలు చేసి అప్పుడు ఎన్నికలకు వెళ్తామంటూ చెబుతున్నారు. ఈలోగా త్రిసభ్య కమిటీల పేరుతో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఈ సంఘాల్లో నామినేట్ చేయడానికి కసరత్తు ప్రారంభించింది. కే కోటపాడు మండలంలో చౌడువాడ కే కోటపాడు పీఏసీఎస్ లు ఉన్నాయి. వాటిలో ఆరు పదవులు దక్కించుకోవడానికి నాయకులు ఎమ్మెల్యే బండారు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇందులో అత్యధిక సభ్యులు ఉన్న కే కోటపాడు సహకార సంఘానికి పోటీ తీవ్రమైంది. కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు, కన్నూరు సూర్యనారాయణ, దోకల నరసింహమూర్తి , లెక్కల మల్లేశ్వరరావు, లెక్కల అవతారం , పూడి నారాయణమూర్తి తదితరులు ఈ పదవుల కోసం ముందు వరుసలో ఉన్నారు. కూటమి పార్టీలకు ఇందులో చోటు కూడా కల్పించాలని జనసేన డిమాండ్ చేస్తుంది. ఎమ్మెల్యే బండారు మాత్రం ఎక్కడా నోరు మెదపకుండా నాయకులకు కోరికలు వింటున్నారు. మాడుగుల నియోజకవర్గంలో ఉన్న అన్ని సంఘాల్లో త్రిసభ్య కమిటీలు కోసం ఇప్పటికే ఒక అంచనాకు వచ్చినట్లు తెలిసింది. ఆర్థిక వ్యవహారాలతో కూడిన ఈ సంఘాల్లో అవినీతికి తావులేని స్వచ్ఛమైన నాయకులను ఎంపిక చేస్తారని ఎమ్మెల్యే సన్నిహితులు తెలిపారు.

శివాలయ పునఃనిర్మాణానికి రూ. 30,116 విరాళం

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం పంచాయతీ, దుర్గానగర్ కోలనీ కి చెందిన మంగళగిరి సంతోష్ దంపతులు శివాలయం స్టీల్ గేటు నిర్మాణంనకు రూ. 30,116 ఆర్థిక సహాయాన్ని శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ కి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, మాజీ సర్పంచ్ ధనమిరెడ్డి శ్రీనివాసరావు, ఉగ్గిన రాము, పెన్నం శ్రీనివాసరావు, కొల్లి కృష్ణ, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలనీలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-యలమంచిలి : పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి వారం జరుగు స్వచ్ఛతాహి సేవ-2024 కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్టిఆర్ కాలనీ సచివాలయ 24వ వార్డు పరిధిలో" హిందూ స్మశాన వాటికలో మాస్ క్లీన్లీనెస్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా తుప్పలను, చెత్తను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛతాహి సేవలో భాగంగా హిందూ స్మశాన వాటికలో తుప్పలను తొలగించి బ్యూటి ఫికేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఖాళీ స్థలంలో వేయకుండా ఇంటికి వచ్చిన మున్సిపల్ వర్కర్ కు అందించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు మజ్జి రామకృష్ణ, మరిన్నేశ్వరారావు, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది, ప్రజలు, మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

బీజెపి అధ్యక్షురాలుగా అమ్మాజీ

విశాలాంధ్ర-కే కోటపాడు : బిజెపి మండల అధ్యక్షురాలుగా కే కోటపాడు కు చెందిన పైలా అమ్మాజీని ఆ పార్టీ కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమ్మాజీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల శాఖ అధ్యక్షుడు కొటాన ఈశ్వరరావు ధర్మిశెట్టి నారాయణరావు మేరపరెడ్డి శ్రీనివాస్ శెరగడం సన్యాసినాయుడు జనపరెడ్డి సూర్యనారాయణ వర్రి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా కుటుంబ నేపథ్యంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల క్యాలెండర్

విశాలాంధ్ర-పాయకరావుపేట: ప్రముఖ వ్యాపారవేత్త రతన్ టాటా కుటుంబ నేపథ్యంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల 2025 కేలండర్ ను హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ.కల్యాణి, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.సత్య దేవి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ టాటా కుటుంబం ఆధునిక భారతదేశానికి నిజమైన నిర్మాతలని తెలిపారు. భారతదేశపు మొట్టమొదటి అంతర్జాతీయ విమానయాన సంస్థ, ఎయిర్ ఇండియాను పరిచయం చేయడమే కాకుండా టాటా కుటుంబం వ్యాపారం ఒక దేశ ప్రగతి, మంచి కోసం ఎలా ఉప యోగపడుతుందో చూపించారన్నారు. ఉద్యోగాలు, సంపదను సృష్టించడమే కాకుండా వారి ఉన్నత విలువలతో సమాజం పట్ల శ్రద్ధతో నడిపించడానికి ఇతరులను కూడా అనేక అంశాలలో ప్రేరేపించారని తెలిపారు. సామాజిక బాధ్యతతో భారతదేశ వృద్ధిని నడిపించే ఉద్దేశ్యంతో వ్యాపారాన్ని మిళితం చేసిన టాటా కుటుంబాన్ని గౌరవించటానికి ఈ సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందించినట్లు విజయ్ ప్రకాష్ తెలిపారు.

సర్వీస్ ప్రొవైడర్ల ఎంపికకు దరఖాస్తుల సేకరణ

విశాలాంధ్ర-యలమంచిలి: సర్వీస్ ప్రొవైడర్ల ఎంపికకు దరఖాస్తుల సేకరణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో యలమంచిలి పురపాలక సంఘంలోని వివిధ రకాలైన సేవలు అందించేవారు అనగా ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ఏసి, గీజర్, టెలివిజన్, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషిన్ రిపేర్లు, బ్యూటీషియన్స్ (మెన్ అండ్ విమెన్) తదిర సేవలు అందించే వారి నుంచి దరఖాస్తుల సేకరణ చేసి నైపుణ్యం అభివృద్ధి శిక్షణ ఇచ్చి హెూం ట్రయాంగిల్ ఆప్ ఆన్లైన్ ప్లాట్ఫారం ద్వారా వీరిని ఆన్బోర్డ్ చేయుట ద్వారా జీవనోపాధి కల్పించబడుతుందని మెప్మా పీడీ, మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటన లలో తెలిపారు. కావున పైన తెలియజేసిన సేవలు అందించే అభ్యర్థులు డిసెంబర్ 30 నుండి జనవరి మూడో వరకు మెప్మా కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. తదుపరి సర్వీస్ ప్రొవైడర్స్ రిజిస్ట్రేషన్ మేళా జనవరి 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ అన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులందరూ ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్బుక్కు, విద్యార్హత జిరాక్స్ కాపీలు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో మెప్మా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ నెంబర్లకి సంప్రదించాలని 7901610061, 7661082483 కోరారు.

రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే..

ప్రగడ నాగేశ్వరావు

విశాలాంధ్ర-యలమంచిలి : పట్టణలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శని వారం రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేనని అన్నారు. 2014లో 22.5 మిలియన్ యూనిట్లలోటుతో చంద్రబాబు నాయుడు పాలన ప్రారంభమైందని, 2019లో తెలుగుదేశం ప్రభుత్వం మిగులు విద్యుత్ను జగన్మోహన్ రెడ్డి చేతిలో పెట్టడం జరిగిందని తెలిపారు. మిగులు విద్యుత్ తో పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులు ఉన్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ మోహన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింపు విధానాలే కారణమని, ఐదేళ్లలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32 వేల కోట్లు భారం మోపారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్ పై దాడి చేసి వంతం చేశారని, చట్ట విరుద్ధంగా పిపిఎస్ రద్దు చేయడం వల్ల 7 మెగావాట్ల తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందని తెలిపారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల 4737 కోట్ల నష్టం జరిగిందని, జెన్కో విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయి రెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు కారణం ఉందని అన్నారు. నాణ్యమైన బొగ్గు తగినంత నిలువ పెట్టుకోనందున విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని, విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లు పైగా అప్పు చేసిన ఒక కొత్త విద్యుత్ ప్లాంట్ ను నిర్మించలేదని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లు మరియు స్మార్ట్ మీటర్లు వంటి విద్యుత్ పరికరాలు కమిషన్ కోసం అధిక రేట్లు కనుగోలు చేసి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి వేల కోట్ల నష్టం వచ్చిందని అన్నారు. అధిక వడ్డీ రేట్ల వల్ల 10,892 కోట్ల నష్టం వచ్చిందని, సిటీ ఒప్పందంలో జగన్ 1750 కోట్ల లంచాల పుచ్చుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదు అయిందని తెలిపారు. ఈ సిటీ ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి 3850 కోట్లు మొత్తం 30 ఏళ్లకు లక్ష కోట్లు వినియోగదారులపై భారాల మోపారని, ఇలా జగనే విద్యుత్ చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమేనని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు, పట్టణ అధ్యక్షులు గొర్లి నానాజీ, క్లస్టర్ ఇంచార్జిలు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, ఆదారి ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు

హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-పాయకరావుపేట: పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో ఆయా పరిశ్రమలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన హెూం మంత్రి అనిత పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఉద్యోగాల్లో చేరిన తర్వాత వారిలో స్కిల్స్ డెవలప్మెంట్ కోసం 3 నుండి 6 నెలలపాటు కంపెనీలు శిక్షణ ఇస్తున్నాయని తెలిపారు. ఇటువంటి శిక్షణ ముందుగానే తీసు కుంటే కంపెనీలలో చేరేందుకు యువతకు సులభతరం అవుతుందని తెలిపారు. కంపెనీలు కూడా శిక్షణల పేరుతో సమయం వృధా చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. జాబ్ మేళాలో సాధ్యమైనంత వరకు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పాల్గొన్నారు.

సివిల్ సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక సమావేశం



విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని భూ సమస్యలు సంబంధించి పరిష్కారానికి మండల స్థాయి లో ప్రత్యేక కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్య పరిష్కార వేదిక లో ఇంటి స్థలాలు భూమి సమస్యలు పై వచ్చిన ఫిర్యాదులు సంబంధించి మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా శనివారం మండల ప్రత్యేక అధికారి ఎస్ఏఓ బి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మనోరమ ఆధ్వర్యంలో తహసిల్దార్ జె. రమేష్ బాబు, ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్సై ఏ. విభూషణరావులు ఫిర్యాదారుల నుండి సమస్యను అడిగి తెలుసుకుని పరిష్కరించే మార్గంపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమస్య పరిష్కరించుకుండే విధంగా ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతివారం ఈ సమావేశం జరుగుతాదని మండల ప్రత్యేక అధికారి తెలిపారు.

బీజేపీ మునగపాక మండల అధ్యక్షులుగా మళ్ల కాళీశ్వరరావు



విశాలాంధ్ర-మునగపాక: భారతీయ జనతా పార్టీ మునగ పాక మండల అధ్యక్షునిగా మళ్ల కాళీశ్వరరావును పార్టీ మండల సీనియర్ నాయకులు,కేడర్ను సంప్రదించి నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి పరశురామరాజు తెలిపారు.పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి పరశు రామరాజు,మండల ఎన్నికల అధికారి గొంతిన భక్త సాయిరాం ఎన్నికలు నిర్వహించారు. మండల అధ్యక్ష పదవికి నలుగురు అభ్యర్థులు ఉత్సాహ కనపరచగా, మళ్ల కాళీశ్వరరావును బీజేపీ మండల అధ్యక్షునిగా నియమించా మన్నారు. కార్యక్రమంలో ప్రస్తుత మండల అధ్యక్షులు యల్లపు రాజేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు పొలమరశెట్టి నాగేశ్వరావు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్,సీనియర్ నాయకులు బద్దం సూర్యనా రాయణ, పొలమరశెట్టి సూరప్పారావు, తేజస్విని, బద్దం ప్రతాప్,వేగి అప్పల నాయుడు, దొడ్డి సత్యనారాయణ, మళ్ల మల్లయ్య నాయుడు,మళ్ల జోగినాయుడు,కోలంకి నారాయణ,గరీబ్ నాయుడు, రంగబాబు, అప్పలనాయుడు,జ్యోతిష్ కుమార్,జగదీష్,కాండ్రేగుల గణేష్ పాల్గొన్నారు.

తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సీపీఎం

విశాలాంధ్ర-రాంబిల్లి : ఇటీవల వచ్చిన తుఫానుల కారణంగా మండలంలో వరి పంట ముంపుకు గురైన ప్రాంతాలైన మర్రిపాలెం, రజాల గ్రామాల పరిధిలో సిపిఎం పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావులు పర్యటించి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల రోజుల కాలంలో వరుసగా వచ్చిన తుఫానులు కారణంగా రైతులకు అపార నష్టం జరిగిందన్నారు. చేతికొచ్చిన పంట తీసుకునే సమయంలో నీటిపాలైపోయిందని రైతులు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాంబిల్లి మండలంలో, మర్రిపాలెం, రజాల గ్రామాల రెవిన్యూ పరిధిలో సుమారుగా 300 నుంచి 200 ఎకరాల వరి సాగుకు నష్టం జరిగిందన్నారు. వారం రోజుల్లో కోత కోసి నూర్పుడి చేయవలసిన పంట తుఫాను కారణంగా గాలివీయడంతో పంట మొత్తం నేలకొరిగిందని, వర్షపు నీరు మొత్తం పంట మీద వెళ్లి పొరలడంతో ఆ పంట నేటికీ నీటిలోనే ముంపు గురై ఉందని కుళ్ళిన వరి కంకులను చూపించారు. ఎకరాకు సుమారుగా రూ.30,000 పెట్టుబడి పెట్టిన రైతు పంట చేతికి రాకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక, బ్రతకడం ఎలా అని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు క్వింటాకు ధర పెంచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి దేవుడు నాయుడు, సిఐటియు మండల కన్వీనర్ చందక రామకృష్ణ రైతులు సమ్మెట్ల రాము, ఇల్లా గంగాధర్ రావు, మడగల అప్పారావు, మడగల శ్రీను బాబు, ఎరికిరెడ్డి శ్రీను, ఉప్పల పట్టి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

చింతగట్ల అగ్రహారంలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అమృతపురం పంచాయతీ ,చింతగట్ల అగ్రహారం రెవెన్యూ గ్రామంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై 3 అర్జీలు అందినట్లు భూ రీ సర్వే డిటి ఎం. గణపతి రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన అర్జీలను దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృతపురం గ్రామ సర్పంచ్ బైలిపూడి గౌరీ రామారావు, ఎంపిటీసీ సింగపల్లి శ్రీనివాసరావు, బోకం అర్జున్,ఆర్.ఐ వీరయ్య, మండల సర్వేయర్ ఎల్. అప్పారావు, వెలుగు సర్వేయర్ రాంబాబు, వీఆర్వో పి. జగన్నాథరావు , విలేజ్ సర్వేయర్లు ధనశేఖర్, ఆదిత్య రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో వెదురువాడ

విశాలాంధ్ర-అచ్యుతాపురం : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ , రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు సహకారంతో వెదురువాడ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నానని సర్పంచ్ కొయ్య శ్రీనివాస్ అన్నారు. శనివారం వెదురువాడ గ్రామంలో ఎర్ర గొల్లపాలెంలో సర్పంచ్ నాయకులతో కలిసి సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ బుద్ధరాజు రాజేష్ వర్మ, మాజీ ఎంపీటీసీ శీర శ్రీనివాస్, కొయ్య మహాలక్ష్మి నాయుడు, కిలాడి బాబూజీ, వార్డ్ నంబర్స్ యు తాతారావు, పి చిన్న వెంకునాయుడు, ముసిలినాయుడు, కూటమి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం

విశాలాంధ్ర-యస్.రాయవరం :మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2023 24 వ సంవత్సరానికి గాను జరిగిన పనులకు అయినా ఖర్చు 16 కోట్ల 53 లక్షల 48 వేల రూపాయలు ఈ మొత్తం నకు సామాజిక తనిఖీ చేయ నిమిత్తం సామాజిక తనిఖీ బృందం సమన్వయ సమావేశం నిర్వహించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈనెల 27వ తేదీ నుండి జనవరి 11వ తేదీ వరకు ఎస్. రాయవరం మండలం నందున్న 26 గ్రామపంచాయతీలో సామాజిక తనిఖీ నిర్వహించామని ఎంపీడీవో తెలిపారు .ఈ సమావేశంలో ఏపీఓ ఎర్రకయ్య ఏఈ దుర్గా శంకర్ సామాజిక తనిఖీ బృందం పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన మండల పర్యవేక్షణ కమిటీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : వచ్చే మార్చి 2025లో పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే 10వ తరగతి విద్యార్థుల సంసిద్ధత, 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా మండల పర్యవేక్షణ కమిటీ మండలంలో ఉన్న ఉన్నత పాఠశాలలను సందర్శించారు. మండల విద్యాశాఖాధికారులు కె.ఎన్. గాంధీ, జి.రమేష్ బాబు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు, ఎన్. శ్రీనివాసరావు తో కూడిన 4 గురు సభ్యుల పర్యవేక్షణ కమిటీ పాయకరావుపేటలోని కొత్త హరిజనవాడ, బాలికల ఉన్నత పాఠశాల, మంగవరం, గుంటపల్లి ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఉన్నత పాఠశాలలలో 10 తరగతి విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం, సెలవు దినాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను, ఉన్నత ఫలితాల సాధన కొరకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలును పర్యవేక్షించారు. విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించి వివిధ సబ్జెక్టుల ప్రశ్న పత్రాల బ్లూ ప్రింట్ పై అవగాహన కలిగించారు.

ఘనంగా ధనిశెట్టి బాబూరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: వైసిపి నాయకులు ధనిశెట్టి బాబూరావు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు, మండల అధ్యక్షులు చిక్కాల రామారావు సమక్షంలో కేక్ కట్ చేశారు. పూలదండలు, శాలువాతో పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసరపు తాతారావు, పార్టీ పట్టణ అధ్యక్షులు ధనిశెట్టి మహేష్, ఎంపీటీసీ కొంతం నరేష్, సర్పంచులు పన్నీరు పాపారావు, మేడిశెట్టి రామ గోవింద్, గెడ్డమూరి శ్రీనివాసరావు, వంగలపూడి రామరావు, చేపల తాతాజీ, పల్యాల లక్ష్మణరావు, గారా చక్రవర్తి, దేవవరపు రాజేష్ ఖన్నా, దేవవరపు వెంకటేశ్వరరావు, నీలాపు బాలకృష్ణ రెడ్డి, యజ్జల సత్యనారాయణ, పాలపర్తి సతీష్, తూము రాజబాబు, కోనే పుత్రయ్య, పెనుమత్స నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

విశాలాంధ్ర-పాయకరావుపేట: భారతదేశానికి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మృతి దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలు అందించి భారత దేశ అభివృద్ధికి మెట్లు వేసిన నాయకుడు మన్మోహన్ సింగ్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి హేమంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీపీ స్కూలుకు ప్రింటర్ అందవేత

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం మండలం చమ్మచంట గ్రామంలో గల ఎంపిపి స్కూలుకు గంధం నందగోపాల జ్ఞాపకార్థం అతని కుటుంబ సభ్యులు గంధం సునీత, గిరిధర్ లు శ్రేయోభిలాషి అధినేత పోకనాటి నానాజీ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు విలువచేసే ప్రింటర్ను శనివారం స్కూల్ యాజమాన్యానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, మహిళా శక్తి సభ్యులు పాల్గొన్నారు.

అవంతి లో సృజన 2కె 24 ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-మాకవరపాలెం: అవంతి పాలిటెక్నిక్ కళాశాల మరియు అవంతి ఇంజినీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన సృజన-2%ఖ%24 రెండు రోజుల సృజనాత్మక సాంకేతిక ప్రదర్శన 28 డిసెంబరు 2024 అనగా శనివారం దిగ్విజయంగా ముగింపు వేడుక నిర్వహించారు. ముగింపు వేడుకలకు అతిధులుగా మనస్తత్వవేత్త మరియు మొటివేషనల్ స్పీకర్ (ఆల్ ఇండియా రేడియో) శ్రీమతి విజయ లక్ష్మీ గారు, అచ్యుతాపురం మెకట్రానిక్స్, ఎమ్.ఎస్.ఎమ్.ఇ ప్రొఫెసర్ మురళీకృష్ణ గారు, మరియు అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహనరావు గారు పాల్గొన్నారు. మనస్తత్వవేత్త మరియు మొటివేషనల్ స్పీకర్ (ఆల్ ఇండియా రేడియో) శ్రీమతి బిజయ లక్ష్మీ మాట్లాడుతూ విద్య సంస్థలు రాంక్ లు సంపాదించే విధంగా కాకుండా ఇటువంటి వినూత్న నామూలను ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలు ప్రేరేపించే విధంగా చేయాలనీ కోరారు, అలాగే విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలూ కాకుండా ఉండాలని సూచించారు.మెకట్రానిక్స్, ఎమ్.ఎస్.ఎమ్.ఇ ప్రొఫెసర్ మురళీకృష్ణ గారు మాట్లాడుతూ విజయాలు సాధించడానికి నైపుణ్యం మరియు సృజనాత్మకత ఎంతో అవసరమని, శత శాతం మార్కులు సంపాదించడం వల్ల వినూత్నంగా ఆలోచించే సామర్థ్యం రాదని, ఇటువంటి సాంకేతిక ప్రదర్శనలో పాల్గొనడం వల్ల సృజనాత్మకంగా ఆలోచించే ప్రేరణ పొంద వచ్చని తెలిపారు. మీకు వచ్చిన వినూత్న ఆలోచనలను ఆచరణలో పెట్టడానికి ఎమ్.ఎస్.ఎమ్.ఇ వంటి ప్రభుత్వ సంస్థలు ప్రణాళిక, సాంకేతిక మరియు నగదు సహాయం చేసి మనలో సృజాత్మక ను ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహనరావు గారు మాట్లాడుతూ సాంకేతిక విద్య వల్లే అభివృద్ధి సాధ్యమని, సాంకేతిక విద్యను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి అభినందనలు తెలియజేయస్తూ బహుమతులు రాని వారు నిరుత్సాహ పడవద్దని, పోటీలో పాల్గొనడమే విజయానికి తొలిమెట్టని తెలిపారు.అవంతి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. ప్రసాద్ రావు మాట్లాడుతూ వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహం తో తమ సృజనాత్మకత తో తయారు చేసిన నమూనాల తో ప్రదర్శనలో పాల్గొని తమ లోని సాంకేతిక నైపుణ్యాన్నీ ప్రదర్శించారు. ఇది వారి భవిష్యత్తు విజయాలకు పునాది పిలిపారు. బహుమతులు సాధించిన వారికి అబినందను తెలుపుతూ ఇదే ఉత్సాహముతో భవిష్యతో కూడా ఇటువంటి కార్య క్రమాలలో పాల్గొనాలని కోరారు.పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలకు గాను ప్రథమ బహుమతి : స్మార్ట్ ఆర్మీ టూల్ ప్లాజా, %భా౦% పాఠశాల, గిడుతూరు. ద్వితీయా బహుమతి: లేసర్ సెక్యూరిటీ సిస్టం, శ్రీ విద్యాంజలి పాఠశాల, నర్సీపట్నం. తృతీయ బహుమతి: ఏరో రైల్, %భా౦% పాఠశాల, పెదబొడ్డేపల్లి, పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలకు గాను ప్రథమ బహుమతి : డ్రై హార్వెస్టింగ్. ప్రభుత్వ పాలిటెక్నిక్ కలశాల, నర్సీపట్నం్న ద్వితీయ బహుమతి : డ్రైవర్ ఏస్ టి స్లీప్ డిటెక్టర్, %=జుజూ% కశింకోట. పాలిటెక్నిక్ విద్యార్థులు పత్రిక ప్రదర్శన విభాగంలో ప్రథమ బహుమతి : ఎక్స్ప్లోరింగ్ ఫ్యూచర్ %శాా= ఙ౦=%. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పెందుర్తి. ద్వితీయ బహుమతి: సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ అవంతి పాలిటెక్నిక్, మాకవరపాలెం. అనంతరం ముఖ్య అతిధుల చేతులమీదుగా సాంకేతిక ప్రదర్శనలో ఉంచిన నమూనాలకు ప్రథమ బహుమతి రూ. 10,000/- ద్వితీయ బహుమతి రూ. 5000/- ప్రదానం చేసి విద్యార్థిని విద్యారులు కు అభినందనలు తెలిపారు అలాగే నమూనాల ప్రదర్శన పోటీలో పాల్గొన్న వారికీ సరిఫికేట్ అందజేశారు. 63

అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలి

జై భీమ్ సేన సేవాసంఘం అధ్యక్షులు రేబాక

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా ప్రధాన కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ సేన సేవా సంఘం ఆధ్వర్యంలో అమిత్ షా పై నిరసన తెలియజేశారు .అనంతరం జై భీమ్సేన సేవా సంఘం అధ్యక్షులు డివిఎంసి సభ్యులు రేబాక మధుబాబు మాట్లాడుతూ. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జ్ జై భీమ్ సేన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మల్లవరపు లోవ చందు అనకాపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెల్లూరు పైడారావు జిల్లా కార్యదర్శి బేలా శివ గణేష్ ఎలమంచిలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు కే కోటపాడు సర్పంచ్ ఎర్రం శెట్టి భవాని అంబేద్కర్ పునాది అధ్యక్షులు రాజధాని బుజ్జిబాబు కార్యనిర్వాహక కార్యదర్శి దండు సూర్యనారాయణ మాజీ ఎంపీటీసీ ఉడత బాలాజీ ఎర్రంశెట్టి గురయ్యా ఇరుగెల సంతోష్ రవ్వ రమేష్ గుడాల ఆనంద్ గుంటూరు సురేష్ కె శ్రీను గణపతి అప్పారావు కే ఉమా మహేష్ మలకలపల్లి సర్పంచ్ వై ధనుంజయ్ ఎం సత్తిబాబు కోనపల్లి సత్యనారాయణ బండి అప్పారావు రాజేష్ నాని అచ్యుతాపురం జై జై బీం సేన కార్యదర్శి నూరిబాబు అనకాపల్లి చోడవరం ఎలమంచిలి కసింకోట మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాలతో నివాళులర్పించారు అనేక వార్తాపత్రికల్లో మీడియాలో వస్తున్నటువంటి కథనాల ప్రకారం అంబేద్కర్ గురించి మాట్లాడడం ఫ్యాషన్ అయిపోయిందని పార్లమెంట్లో అమిత్ షా చేసిన వాక్యాలను మేము పూర్తిగా ఖండిస్తున్నామని భారత రాజ్యాంగం ద్వారా పొందినటువంటి ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనే బదులుగా దేవుడి నామం స్మరిస్తే ఏడేడు జన్మల స్వర్గలోక ప్రాప్తి వచ్చేదని అనడం పట్ల రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాతని అగౌరపరిచినట్లేనని ఇది దేనికి సాంకేతంగా వారు వ్యాఖ్యానించారని తక్షణమే పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని మోడీ నామం జపిస్తే మీకు స్వర్గంలో దారి ఉంటుందేమో గాని ఈ దేశంలో రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు ద్వారా మాత్రమే రాజ్యాధికారం గౌరవం స్వర్గం దగ్గుతాయని మీరు రాజ్యాంగం లేకుంటే ఏ స్థాయిలో ఉండేవారు ఆలోచించుకోవాలని ఇలాంటి సిగ్గుమాలిన పనికిమాలిన మాటలు మానుకొని రాజ్యాంగాన్ని చక్కగా అమలుపరిచే ఆలోచన చేయాలని సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ గారిని విశ్వాసాల మీద ఆధారపడి దైవ భావనతో పోల్చి తక్కువ చేయడం పూర్తిగా వ్యతిరేకించాల్సిన విషయం అని కడుపు నిండిన వారికి స్వర్గలో ఒక ద్వారాలు వైపు చూడవచ్చు కానీ కుల మతం జెండర్ వంటి అనేక వివక్షలకు లోనై పీడితలు పేదలు అంబేద్కర్ నీ తమ అన్నం గిన్నెగా అభివర్ణించుకుంటారు అంబేద్కర్ అంటే భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి ఒక భరోసా అని అతను లేకుంటే మహిళలకు సమాన హక్కులు లేవు వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారం లేదు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీల పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో ప్రతి ఒక్కరు కూడా గమనిస్తున్నారని ప్రధాని ఎక్స్ వేదికగా అమిత్ ష వాక్యాలను సమర్ధించడం మరొక విచిత్రం అని వెంటనే కేంద్ర ప్రభుత్వం అమిత్ షా పై చర్యలు తీసుకోకుంటే రానున్న రోజుల్లో ఓటు హక్కుతో సమాధానం చెప్తారని బిజెపికే అంబేద్కర్ పై అంత అభిమానం ఉంటే ఆయన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ రాజ్యాంగం లో ఉన్నటువంటి అన్ని హక్కులను అందరికీ అందే విధంగా చూడాలి దళితులు విద్యా ఉద్యోగ రాజ్యాధికారాలకి ప్రణాళికలు వేయాలి పౌరులకి ఉన్న రాజ్యాంగబద్ధహక్కులను గౌరవించాలి మరీ ముఖ్యంగా ప్రతి పాఠ్యపుస్తకాలలో అంబేద్కర్ జీవిత చరిత్రను పొందుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.